జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం





## భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 13 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 7


## సింగరేణిలో పైరవి, అవినీతి కి తావులేదు : విజిలెన్స్ హెచ్చరిక



**కొత్తగూడెం (సింగరేణి), ఆగస్టు 12, ప్రజాజ్యోతి :** సింగరేణి సంస్థలో పైరవి, అవినీతి, అక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తావు ఇవ్వబోమని యాజమాన్యం స్పష్టం చేసింది. సీఎండీ ఎన్. బలరామ్ మార్గదర్శకత్వంలో, చీఫ్ విజిలెన్స్ అధికారి బి. వెంకన్న జాదవ్ పర్యవేక్షణలో విజిలెన్స్

మిగతా 2 లో...



## శిథిలావస్థలో... పినపాక ఆర్టీసీ బస్టాండ్

- నిరుపయోగంగా మరుగుదొడ్లు
- మందుబాబులకు అడ్డాగా బస్టాండ్
- అడవిని తలపిస్తున్నా ప్రాంగణం
- ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు రోడ్లపై పడిగాపులు
- ప్రయాణికులు చెట్ల కింద నిరీక్షణ

2 లో..

వివిధ మండలాలకు, గ్రామాలకు,ప్రధాన కూడలి పినపాక మండలం దీంతో నిత్యం వందల సంఖ్యలో మణుగూరు నుండి పినపాక,కరకగూడెం, అనంతరం, రంగాపురం, వరకు ప్రయాణికులు ప్రయాణిస్తుంటారు. పినపాక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు కరకగూడెం,రంగాపురం, అనంతారం, బయ్యారం జానంపేట సదుర ప్రాంతాల నుండి కాలేజీకి రావాలంటే బస్సు ప్రాంగణం శిథిలావస్థలో ఉండడంతో,ప్రయాణికులు కాలేజీ విద్యార్థులు, అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. బస్టాండ్ ఉపయోగం లో లేకపోవడంతో బస్సులు బస్టాండ్లోకి వెళ్లకపోవడం వలన విద్యార్థులు నాన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు,సదుర ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికులు ప్రధాన రహదారికూడలి ప్రక్కన ఉన్న చెట్ల కింద ఉంటూ ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం, ఎండాకాలం సమయంలో పినపాక మండల ప్రజలు ఆటోలు బస్సుల కోసం ప్రధాన రహదారిపై వేచి చూస్తున్నారు.

◆ పినపాక, ప్రజాజ్యోతి



## రాబోయే 72 గంటలు అప్రమత్తంగా ఉండండి

- భారీ వర్షాలపై సీఎం ఆదేశాలు

**కొత్తగూడెం, ఆగస్టు 12, ప్రజాజ్యోతి :** రాష్ట్రంలో రాబోయే 72 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగా అప్రమత్తం చేసి, ముంపు ప్రాంతాల వారిని సురక్షిత ప్రదేశాలకు తరలించాలనే సూచనలు ఇచ్చారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రభుత్వం సహాయక చర్యలకు సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. ఎక్కడ ఏం జరిగినా వెంటనే కంట్రోల్ రూమ్ కి సమాచారం చేరేలా చూడాలని, విద్యుత్ శాఖ అధికారులు మొబైల్ ట్రాన్స్ ఫార్మర్లు,

మిగతా 2 లో...



## గంగలూర్ లో ఎదురుకాల్పులు

- ఇద్దరు జవాన్లకు గాయాలు
- గాయపడిన జవాన్లను ఆసుపత్రికి తరలింపు
- కొనసాగుతున్న ఆపరేషన్



2 లో...





## రహదారిపై ప్రయాణం ... ప్రమాదకరం ...!

- నిత్యం వందలాది ఇసుక లారీలు
- దెబ్బతింటున్న రహదారులు
- రహదారులు అంతా గుంతలమయం
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న మండల వాసులు
- రాత్రిపూట వాహనదారుల వెన్నులో వణుకు

**చర్ల , ఆగష్టు 12:(ప్రజాజ్యోతి):** చర్ల మండలంలో రోజు రోజుకి ప్రధాన రహదారులు ఎటు చూసినా భారీ గుంతలు ,గతుకుల రోడ్ల తో దెబ్బతింటూ ఉండటంతో చర్ల మండలం వాసులు ఇబ్బందులు పడుతున్నారు. రోజుకి వందల సంఖ్యలో ఇసుక లారీలు రాకపోకలు సాగించడంతో అటు చర్ల వెంకటాపురం, చర్ల _భద్రాచలం రోడ్లు అధ్వానంగా మారుతున్నాయి. అధికలోడు ఇసుక లారీల వల్ల రోడ్ల మధ్యలో భారీ గుంతలు ఏర్పడి వాహనదారులకు ఇక్కట్లు తెచ్చిపెడుతున్నాయి. ఇసుక లారీలు వల్ల

మిగతా 2 లో...

## సింగరేణిలో పైరవి, అవినీతి కి తావులేదు

(మొదటి పేజీ తరువాయి...)

విభాగం కఠిన చర్యలు చేపడుతోంది. ఎంతటి వారైనా అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించే ప్రశ్నే లేదని స్పష్టం చేస్తూ, ధైర్యంగా సమాచారం ఇవ్వాలని ఉద్యోగులను విజిలెన్స్ పిలుపునిచ్చింది. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి, పూర్తి రక్షణ కల్పించనున్నారు. ఆధారాలతో అక్రమార్కులను పట్టించిన వారికి రూ.10 వేల నగదు పారితోషకం అందజేయనున్నారు. ఈ చర్యలతో సంస్థలో పారదర్శక పాలనను బలోపేతం చేయడమే లక్ష్యమని అధికారులు తెలిపారు. అవినీతి నిర్మూలనలో ఉద్యోగులు, సిబ్బంది భాగస్వామ్యులవ్వాల ని విజిలెన్స్ కోరింది. అక్రమాలు, మోసగాళ్ల సమాచారం కోసం కొత్తగూడెం విజిలెన్స్ శాఖ ఫోన్: 9491144104 ను సంప్రదించవచ్చని, అలాగే ఏసీబీకి కూడా వివరాలు అందించవచ్చని చీఫ్ విజిలెన్స్ అధికారి తెలిపారు.

## రాబోయే 72 గంటలు అప్రమత్తంగా ఉండండి

(మొదటి పేజీ తరువాయి...)

జనరేటర్లు సిద్ధంగా ఉంచాలని, డ్రైనేజ్ వ్యవస్థను పర్యవేక్షించాలని ఆదేశించారు. వర్షాల తీవ్రత ఆధారంగా స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ఇవ్వడం, ఐటీ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్ సదుపాయం కల్పించడం, ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సహకారం పొందడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి ఆదేశాల అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రాణల్ శ్రేష్ట, అదనపు కలెక్టర్లు డి. వేణుగోపాల్, విద్యా చందన తదితరులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావొద్దని, వరదలు వచ్చే ప్రాంతాలను గుర్తించి ముందుగానే హెచ్చరించాలని, నదులు, చెరువులు, కాలువల వద్దకు వెళ్లరాదని సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పారిశుద్ధ్యం పాటించి వ్యాధుల వ్యాప్తి నివారించాలని, రైతులకు అవసరమైన సూచనలు అందించాలని, ఆసుపత్రుల్లో విద్యుత్ అంతరాయం రాకుండా చర్యలు తీసుకోవా లని అధికారులను ఆదేశించారు. ప్రసవం సమీపించిన గర్భిణీలను ముందు గానే ఆసుపత్రులకు తరలించాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు, పంచాయతీ అధికారి చంద్రమౌళి, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా వైద్య అధికారి జయలక్ష్మి పాల్గొన్నారు.

## గంగలూర్ లో ఎదురుకాల్పులు

**చర్ల , ఆగష్టు 12: (ప్రజా జ్యోతి ):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బీజాపూర్ జిల్లాలోని గంగలూర్ ప్రాంతంలో నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కోసం బయలుదేరిన డి ఆర్ జీ బృందం కి నక్సలైట్ల కి మధ్య మంగళవారం ఉదయం నుండి ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి . సోమవారం ప్రారంభమైన ఈ ఆపరేషన్ లో భద్రతా దళాలకి నక్సలైట్ల కి మధ్య అడపాదడపా కాల్పులు జరుగుతున్నాయి.ఈ ఎదురుకాల్పుల్ ఇద్దరు డీఆర్ జీ జవాన్లకు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన ఇద్దరు జవాన్లు పూర్తిగా ప్రమాదం నుంచి బయటపడ్డారని, వారి పరిస్థితి నిలకడగా ఉందని పోలీసులు తెలిపారు. ప్రథమ చికిత్స తర్వాత, మెరుగైన వైద్య సదుపాయాల కోసం వారిని రాయ్ పూర్ కు తరలించారు. భద్రతా దళాలకు నక్సలైట్లు జరిగిన ఎదురుకాల్పుల్లో చాలామంది మావోయిస్టు లు గాయపడే అవకాశం ఉంది అని భావిస్తున్నారు . భద్రతా దళాల ఆపరేషన్ ఇప్పటికీ ఆ ప్రాంతంలో కొనసాగుతోంది.

## హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు

**కొత్తగూడెం (క్రైం), ఆగస్టు 12, ప్రజాజ్యోతి :** భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, మంగళవారం ఒక హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. కేసు వివరాలలోకి వెళితే.. అశ్వారావుపేటకు చెందిన ఆర్.ఎం.పీ డాక్టర్ లింగాల చక్రధరరావు 2022 డిసెంబర్ 8న పేషెంట్ వైద్యం కోసం దురదపాడు గ్రామానికి వెళ్తున్నట్లు తన భార్య జయలక్ష్మికి తెలిపి ఇంటి నుండి బయలుదేరాడు. అయితే ఆ రాత్రి ఇంటికి తిరిగి రాకపోవడంతో భార్య, బంధువులు పలుమార్లు ఫోన్ చేసినా ఫలితం లేకపోయింది. తరువాతి రోజు వినాయకపురం సమీపంలోని మామిడి తోట వద్ద చక్రధరరావు మృతదేహం కనిపించింది. కుడి భుజం వద్ద పదునైన ఆయుధంతో దాడి చేసి హత్య చేసినట్లు గుర్తించారు. ఈ ఘటనపై భార్య జయలక్ష్మి ఫిర్యాదు మేరకు అశ్వారావుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో తుమ్మలకుంట గ్రామానికి చెందిన షేక్ నసీర్ అలియాస్ నజీర్ అలియాస్ థంగ్గి నిందితుడిగా తేలడంతో అప్పటి సీఐ బి.బాలకృష్ణ కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. కోర్టులో 22 మంది సాక్షుల వాంగ్మూలాలు, ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం నిందితుడు షేక్ నజీర్‌పై హత్యా నేరం రుజువై, జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధిస్తూ ప్రధాన న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి వాదనలు వినిపించారు. పోలీసు అధికారులలో అశ్వారావుపేట ఎస్ఐ వై.రాజు, కోర్టు నోడల్ ఆఫీసర్ డి.రాఘవయ్య, లైజన్ ఆఫీసర్ ఎన్. వీరబాబు, కోర్టు డ్యూటీ ఆఫీసర్ పిసి బి. నాగేశ్వరరావు తదితరులు సహకరించారు

# శిథిలావస్థలో పినపాక ఆర్ టీసీ బస్టాండ్

**పినపాక, ఆగష్టు 11(ప్రజాజ్యోతి):** వివిధ మండలాలకు, గ్రామాలకు,ప్రధాన కూడలి పినపాక మండలం దీంతో నిత్యం వందల సంఖ్యలో మణుగూరు నుండి పినపాక,కరకగూడెం, అనంతరం, రంగాపురం, వరకు ప్రయాణికులు ప్రయాణిస్తుంటారు. పినపాక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు కరకగూడెం, రంగాపురం, అనంతారం, బయ్యారం జానంపేట సదుర ప్రాంతాల నుండి కాలేజీకి రావాలంటే బస్సు ప్రాంగణం శిథిలావస్థలో ఉండడంతో,ప్రయాణికులు కాలేజీ విద్యార్థులు, అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. బస్టాండ్ ఉపయోగం లో లేకపోవడంతో బస్సులు బస్టాండ్లోకి వెళ్లకపోవడం వలన విద్యార్థులు నానా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు, సదుర ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికులు ప్రధాన రహదారికూడలి ప్రక్కన ఉన్న చెట్ల కింద ఉంటూ ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం,ఎండాకాలం సమయంలో పినపాక మండల ప్రజలు ఆటోలు బస్సుల కోసం ప్రధాన రహదారిపై వేచి చూస్తున్నారు.

### అడవిని తలపిస్తున్న బస్టాండ్ ప్రాంగణం

చుట్టూ చిన్న, చిన్న చెట్లు, ముళ్లపొదలు పేరుకుపోయి అడవిని తలపిస్తోంది. దీనికి తోడు మందుబాబుల వీరంగం కూడా తోడు కావడంతో బస్టాండ్ ప్రాంగణం అధ్వానంగా తయారయింది. నేపథ్యంలో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిర్మించి రెండు దశాబ్దాలు కావడంతో భవనం పూర్తిగా దెబ్బతింది. దీనికి తోడు వర్షాకాలం కావడంతో భవనంపై స్లాబ్ పెచ్చులు ఊడిపడుతున్నాయి. ఆర్టిసి డిపో మేనేజర్, నియోజకవర్గ శాసనసభ్యులు పినపాక మండలం బస్టాండ్పై దృష్టిసారించి నిరుపయోగంగా ఉన్న బస్టాండ్ ను మరలా ప్రజలకు అవసరమయ్యే విధంగా రూపు మార్చాలని పినపాక మండల ప్రజలు కోరుతున్నారు న్నారు

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు

### నిమ్మల వెంకన్న

మండల కేంద్రంగా ఉండడంతో సదుర ప్రాంతాల నుండి వస్తున్న కాలేజీ విద్యార్థులకు, వివిధ గ్రామాల నుండి ప్రయాణిస్తున్న తోటి ప్రయాణికులు, అనేక ఇబ్బందులను



ఎదుర్కొంటున్నారు. స్థానిక శాసనసభ్యులు డిపో మేనేజర్ తక్షణమే ఈ బస్టాండ్ పై, స్పందించి ప్రజలకు అవసరమయ్యే రీతిగా బస్టాండును తీర్చి దిద్దాలని కోరుతున్నాము.

### పినపాక బి ఆర్ యస్ నాయకులు

### సోంపల్లి తిరుపతి



బస్టాండ్ ప్రాంగణం శిథిలావస్థగా తయారవడంతో ప్రాంగణం చుట్టూ చెట్లు పొదలు ఉండడంతో రాత్రి 7:00 దాటి తే మందు బాబులకు అడ్డగా తయారైంది,

# రహదారిపై ప్రయాణం ... ప్రమాదకరం ...!

(మొదటి పేజీ తరువాయి...)

గత కొన్ని రోజుల క్రితమే చర్ల వెంకటాపురం మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చర్ల వెంకటాపురం మధ్య ఉన్న బ్రిడ్జి కూడా కూలిపోవడంతో పాక్షికంగా మరమ్మత్తులు చేసి చిన్నపాటి వాహనాలని అనుమతిస్తున్నారు చర్ల వెంకటాపురం వెళ్లే ప్రయాణికులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక నానా ఇబ్బందులకు గురవుతున్నారు .ఇటు చర్ల నుంచి భద్రాచలం వెళ్లే ప్రయాణికులు ,రోగులు వారు పడుతున్న బాధలు వర్ణనాతీతం. ఎటపాక భద్రాచలం మధ్యలో బ్రిడ్జి మరమ్మత్తు కోసం పాక్షికంగా పక్కన రహదారి ఏర్పాటుచేశారు . ఇసుక లారీలు రోజుకు వందల సంఖ్యలో భద్రాచలం చర్ల మార్గం వెంట వెళ్లడంతో పాక్షికంగా ఏర్పాటు చేసిన రహదారిపై రాకపోకలు సాగించడంతో ఆ రహదారిలో కూడా భారీగా గుంతలు పడి రాకపోకలకు అంతరాయం కల్పిస్తున్నాయి . చర్ల మండలంలో ఎటు చూసినా ప్రధాన రహదారిపై పెద్ద గుంతలు ఏర్పడడంతో అసలే వర్షాకాలం చిన్నపాటి వర్షానికి రోడ్ల మధ్య ఉన్న గుంతలు నీటితో నిండిపోవటం వాహనదారులు ఏది సరైన రోడ్డు ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలుసుకో లేక ప్రమాదాలకు గురి అవుతున్నారు. ఇక రాత్రిపూట వీధిలైట్లు లేని చోట వాహనదారులు రోడ్డుపై వెళ్లేటప్పుడు వాళ్ల వెన్నులో వణుకు పుట్టాల్సిందే ఎక్కడ గుంత ఉందో ఎక్కడ మామూలు రోడ్డు ఉందో తెలుసుకోలేని పరిస్థితి ఈ పరిస్థితుల్లో చర్ల మండల వాసులు ఇబ్బంది పడుతున్నారు . ఒకపక్క ఇసుక లారీలు రోడ్డుకి ఇరువైపులా బారులు తీరి ఉండగా మరొకపక్క రోడ్లు మధ్యలో గుంటలు ఉండటంతో అంబులెన్స్ వాహనం కూడా వేగంగా వెళ్లలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి . గ్రామాల్లో మౌలిక సదుపాయాల మా లక్ష్యం అని రాజకీయ పార్టీలన్నీ చెబుతున్నప్పటికీ మండలంలో నెలకొన్న ఈ రహదారుల మరమ్మత్తు విషయంలో రాజకీయ నాయకులు చొరవ చూపి చర్ల మండలంలో రోజు రోజుకి ఇసుక లారీలు వల్ల దెబ్బతింటున్న రహదారులను మరమ్మ త్తులు చేసి చర్ల మండల వాసులకు ప్రయాణికులకు ఇబ్బందులు కలిగించకుండా దృష్టిపెట్టాలని చర్ల మండల వాసులు కోరుకుంటున్నారు. ఆర్ అండ్ బి అధికారులు స్పందించి గుంతల రోడ్లను త్వరితగతిన పూడ్చి మరమ్మత్తులు దిశగా అడుగులు వేసినట్లయితే వర్షాకాలం లో గుంతలలో నీరు నిలువ ఉండకుండా మరమ్మతు చేయడం వలన రోడ్డు ప్రమాదాల నుండి అటు చర్ల మండల వాసులు అలాగే భద్రాచలం చర్ల వెంకటాపురం కి నిత్యం ప్రయాణించే ఇతర వాహనదారులు కూడా ప్రమాదాల నుండి బయట పడవచ్చు అని చర్ల మండల వాసులు కోరుకుంటున్నారు. చిన్నపాటి వర్షానికి గుంతలలో నీరు నిలవడం వలన తరచూ ప్రమాదాలు చోటు చేసుకున్న సందర్భంగా అధికారులు స్పందించి చర్ల రహదారులపై మరమ్మత్తులకి ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశాలు ఇవ్వవలసిందిగా చర్ల మండల వాసులు కోరుకుంటున్నారు.

## నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

- విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన నందమూరి రామకృష్ణ

**దమ్మపేట,ఆగష్టు 12(ప్రజాజ్యోతి):** దమ్మపేట మండలం నాచారం గ్రామంలో నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు .ఈ సందర్భంగా తాటి మాట్లాడుతూ తెలుగుజాతికీ, తెలుగుభాషకూ దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని, గిరిజన బడుగు బలహీన వర్గాలకు లక్షలాదిగా ఇళ్ళు కట్టించిన గొప్పతనం అతనికి దక్కింది అన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం వాగ్దానం చేసి, ఎన్నో ఆర్థిక ఇబ్బందులకు ఓర్చి, తన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నారు. ఎన్నో సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారని మహిళలకు ఆస్తి హక్కు, వెనుకబడినకులాల వారికి రిజర్వేషన్లు, గిరిజన బడుగు బలహీన వర్గాల వారికి ఆశాకిరణం లాగ ఎన్టీఆర్ కనిపించారన్నారు.. విగ్రహావిష్కరణకు ముఖ్య



అతిథులుగా విచ్చేసిన నందమూరి రామకృష్ణ ,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును శాలువాతో సన్మానించి శ్రీ సీతారామచంద్రస్వామి వారి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, కనగాల సాంబశివరావు, కట్రం స్వామి, తెల్ల చెన్నయ్య, ఆలపాటి ప్రసాద్, రామారావు, కట్టం ఎర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

## : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**పాల్వంచ కలెక్టరేట్,ఆగష్టు 12, ప్రజాజ్యోతి :** జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని, మాదకద్రవ్యాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరము లో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశాన్ని నిర్వహించా రు. జిల్లాలో నమోదవుతున్న ఎన్ డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం, నియంత్రణ చర్యలు, శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ విని యోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్, మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని అమలుచేయాలని



సూ చించారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలి గే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సెలిం గ్ అందించేలా చర్యలు తీసుకోవాలనీ సూచించారు. డీ అడిక్షన్ సెంటర్ ద్వారా అవసర మైన వారికి చికిత్స అందించాలన్నారు. అటవీశాఖ అధికారులు వారి పరిధిలోని అటవీభూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. ఇంటర్ కళాశాలలో మాదక ద్రవ్యలు వినియోగం వల్ల జరిగే నష్టాలు పట్ల అవగాహన కల్పించడానికి ఈ వారం లో ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాలకు వ్యతి రేకంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో విద్యార్థులకు, యువతకు, ప్రజల కు, విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ మొదటిదశలోనే కట్టడి చేయాలని, కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థుల అలవాట్లను, నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు.ఈ సమావేశం లో జడ్ పి సి ఈ ఓ నాగలక్ష్మి,ఇంటర్మీడిట్ అధికారి వేంకటేశ్వరరావు, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, రవాణా శాఖ అధికారి వెంకటరమణ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు మరియు సంబంధిత శాఖల అధికారుల తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం




**ఇల్లందు, ఆగస్ట్ 12, ప్రజాజ్యోతి :**రాష్ట్రంలోని అన్ని వర్గాల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోసిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో బాధ పడుతూ చికిత్స చేయించుకున్న 59 లబ్ధిదారులకు రూ. 19 లక్షల చెక్కులను అందజేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు ఉపయోగపడే అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో మరెన్నో హామీలను కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. రాబోయే రోజులలో జరిగే ఎన్నికలలో అన్ని వర్గాలకు అండగా ఉంటున్న ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ బానోత్ రాంబాబు, హరి హర క్షేత్ర ఆలయ కమిటీ చైర్మన్ గందె సదానందం, మాజీ వైస్ ఎంపిపి మండల రాము, మాజీ మున్సిపల్ చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు మడుగు సాంబ మూర్తి, భోళ్ల సూర్యం, పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డా డానియల్, పులి సైదులు, నాయకులు తాటి భిక్షం, మూతి కృష్ణ, ప్రసన్న కూమార్, పాయం కృష్ణప్రసాద్, ఈసం లక్ష్మణ్, బండి ఆనంద్, దండుగుల శీవ, కల్తి పద్మ, పాయం స్వాతి, సుదర్శన్ కోరి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## శానిటేషన్ సిబ్బందికి కనీస వేతనాలు ఇవ్వాలని

- లేబర్ ఆఫీస్ నందు సిఐటియు వినతి పత్రం



**భద్రాచలం టౌన్, ఆగస్టు 12(ప్రజాజ్యోతి) :**భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో శానిటేషన్ సిబ్బందికి కనీస వేతనం అమలు చేయాలని, ప్రతినెల క్రమం తప్పకుండా జీతాలు ఇవ్వాలని, ప్రభుత్వ జీవో ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని కోరుతూ స్థానిక లేబర్ ఆఫీసులో రికార్డ్ అసిస్టెంట్ జానీ మియా కి సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ కనీస వేతనాలు అమలు చేయాలని కార్మికుల సమస్యలను వినతి పత్రం ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చా రు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, హాస్పిటల్ శానిటేషన్ సిబ్బంది నాయకురాలు యు రమ, ఎలక్ట్రికల్ యూనియన్ బాధ్యు లు అన్నం లక్ష్మీనారాయణ, మమత, సరిత, రమేష్, రవి, నరసయ్య పాల్గొన్నారు.

## జిసిసి కార్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసిన చైర్మన్

- విధులలో అలసత్వం వహిస్తే ఎంతటి వారైనా సహించేది లేదు...
- గిరిజనుల అభివృద్ధికి, అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది.
- తెలంగాణ రాష్ట్ర జిసిసి చైర్మన్ కోట్నాక్ తిరుపతి





**భద్రాచలం టౌన్, ఆగష్టు 12 (ప్రజాజ్యోతి ):**భద్రాచలం పట్టణంలోని జిసిసి కార్యాలయం, జిసిసి స్టాక్ నిల్వ చేసే గోడౌన్ లను తెలంగాణ రాష్ట్ర జిసిసి కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక్ తిరుపతి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో జిసిసి కార్యాలయం అనేది పక్షపాతం లేకుండా పని చేయాలని ఎటువంటి అవకతవకలు, జరగకుండా అధికారులు ఎప్పటికప్పుడు చూసుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వం నుంచి గిరిజన సహకార సంస్థకు ఎంత స్టాక్ వచ్చింది, అది ఎంత సప్లై చేశారనే విషయంలో అధికారులు స్పష్టంగా ఉండాలని, రికార్డులన్నీ కరెక్ట్ గా మెయింటెనెన్స్ చేయాలన్నారు. జిసిసి కార్యాలయంలోని ఆయన రికార్డులను పరిశీలించారు. భద్రాచలం జిసిసి ఆధ్వర్యంలో నడుపుతున్న పెట్రోల్ బంకుల నుంచి వచ్చే ఆదాయం కానీ, జిసిసికి వచ్చిన ఆదాయ, వ్యయాలలో అవకతవకలు జరగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గిరిజన సహకార సంస్థను భ్రష్టు పట్టించారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో గిరిజన సహకార సంస్థకు ఏది అవసరమైన చేస్తున్నారని, జిసిసి లో పనిచేసే ఉద్యోగులకు సరైన టైంలో జీతాలు అందిస్తున్నామని ఆయన హర్షం వ్యక్తం చేశారు, జిసిసి లో పనిచేసే ప్రతి ఒక్క అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి పనిచేయాలని గిరిజన ప్రజల అభ్యున్నత కోసం ప్రభుత్వం ప్రజలకు సరఫరా చేసే సరుకుల విషయంలో, ప్రభుత్వ పథకాల విషయంలో సక్రమంగా అర్హులకు అందే విధంగా కృషి చేయాలన్నారు. పనిలో అలసత్వం వహిస్తే ఎంతటి వారికైనా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## వసతి గృహాల్లో అన్ని మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో కల్పించాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.





**పాల్వంచ కలెక్టరేట్ ,ఆగస్టు 12,ప్రజాజ్యోతి :**డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీలో ఈ విద్యా సంవత్సరం నుండి యూజీ మరియు పీజీ కోర్సులు ప్రారంభం కానున్న నేపథ్యంలో, విద్యార్థినీ విద్యార్థులకు హాస్టల్లో అన్ని మౌలిక సదుపాయాలు సమగ్రంగా అందించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ యూనివర్సిటీ ఆవరణలో విద్యార్థుల వసతి కోసం జరుగుతున్న సివిల్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యూనివర్సిటీలో విద్యనభ్యసించేందుకు సుదూర గ్రామాలు, పట్టణాల నుండి పెద్ద సంఖ్యలో విద్యార్థులు రానున్నందున, వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా హాస్టల్ గదులు, శానిటేషన్, తాగునీరు, భోజనశాల, భద్రతా ఏర్పాట్లు, విద్యుత్, వంటి అన్ని మౌలిక సదుపాయాలను సమయానుకూలంగా పూర్తి చేయాలని సూచించారు.విద్యార్థుల విద్యా ప్రగతికి అనుకూల వాతావరణం నెలకొల్పడమే కాకుండా, వారి ఆరోగ్యం మరియు భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు. పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.అదే విధంగా, యూనివర్సిటీ ఆవరణలో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొనేలా విస్తృతంగా ప్లాంటేషన్ చేపట్టాలని, హాస్టల్ పరిసరాలను శుభ్రంగా, సక్రమంగా నిర్వహిస్తూ పర్యావరణ పరిరక్షణపై దృష్టి పెట్టాలని సూచించారు. భవిష్యత్‌లో యూనివర్సిటీకి వచ్చే విద్యార్థులు, ఉపాధ్యాయులు, పరిశోధకులకు ఇది ఒక ఉత్తమ విద్యా వాతావరణం అందించేలాగా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మైనింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జగన్మోహన్ రాజు, మున్సిపల్ కమిషనర్ సుజాత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఇల్లందు, ఆగస్ట్ 12, ప్రజాజ్యోతి:** ఏ ఐ ఎ స్ఎ ఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇల్లందు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట మాజీ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు షాహీద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఉమ్మగాని హరీష్ లు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1932 ఆగస్టు 12న ఆవిర్భవించిన అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆనాడు స్వతంత్ర పోరాటంతో మొదలు కొని చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అను నినాదంతో విద్యారంగ సమస్యల పట్ల 89 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటాలు చేయడం జరిగిందన్నారు. భారతదేశ మొట్టమొదటి విద్యార్థి సంఘం అయినా అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) తెలంగాణ పోరాటంలో సైతం కదం తొక్కిందని భవిష్యత్తులో మరిన్ని పోరాటాలకు నాంది పలుకుతామని, అఖిల భారత విద్యార్థి సమైక్యలో పనిచేస్తున్నందుకు గర్వంగా ఉందని పేర్కొన్నారు. ఈ సం ఘంలో పనిచేసిన ప్రతి ఒక్కరు ఉన్నత శిఖరాలను అధిరోహించారని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు సాయి, సాగర్, అన్వేష్, సంధ్య, పావని, రేణుక, విద్యార్థులు పాల్గొన్నారు.

## భూమి కొన్నా.. పట్టా వచ్చింది

- అమ్మిన వారే కాజేయడానికి సన్నాహాలు
- అధికారుల క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా ఆన్ లైన్ కు ఏలా ఎక్కిందో?



**టేకులపల్లి, ఆగస్టు 12, ప్రజాజ్యోతి:** మండలంలోని గోలియా తండకు చెందిన మూడు లాల్ సింగ్, మూడు వీరన్న, మూడు నీలా లు 6.28 ఎకరాలు మూడు సుందర్ వద్ద 1998, 1999, 2000 సంవత్సరాలలో భూమిని కొనుగోలు చేశామని బాధితులు తెలిపారు. అదే గ్రామానికి చెందిన మూడు మంగ్య ఈజీ మనీ కోసం ఈ భూమి కోసం పాకులాడుతూ, వంకర బుద్ధితో మానవత్వం లేకుండా 239/150 సర్వే గల భూమిని ఆన్లైన్లో తన పేరు మీదికి మార్చుకోవడానికి అధికారులకు ఏ విధంగా, ఏమన్నా ముడుపులు అందించి తన స్వలాభం కోసం, భూమి కొన్నవారేమైన మాకు అన్యాయం చేయడానికి చూస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మాకు 2019లో కెసిఆర్ హయాంలో పట్టా మంజూరైందని, అయినా సొంత తెలివితేటలతో మరల దాన్ని వారసత్వం భూమిగా మార్చుకోవడానికి మూడు మంగ్య చూస్తున్నాడని ఆరోపించారు. భూమి యజమానులకు చిత్రవిచిత్ర సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ధరణి పోర్టల్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి గతంలో ఎన్నడూ లేని సమస్యలు వస్తున్నాయని, కొందరు భూమి కొన్న యజమానులు ఏం చేయాలో తెలియక తలలు పట్టుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. సదరు వ్యక్తి 239/150/2 గల సర్వే నెంబర్ కింద వారసత్వ భూమి గా పట్టా చేసుకునే విధంగా ప్రయత్నిస్తున్నాడని బాధితులు మోరపెట్టుకుం టు న్నారు. ఈ భూమిని ఏ విధంగా అధికారులు పరిశీలన లేకుండా ఆన్లైన్ లోకి ఏ కించడానికి అధికారులను పక్క దోవ పాటించడానికి సదరు వ్యక్తి ప్రయత్నిస్తు న్నాడని ఆరోపిస్తున్నారు. తహసీల్దార్ క్షేత్రస్థాయిలో పరిశీలించి తమకు న్యా యం చేయాలని మూడు లాల్ సింగ్, మూడు వీరన్న, మూడు నీలాలు కోరుతున్నారు.

## చెట్ల సంరక్షణకు చర్యలు



**జూలూరుపాడు, ఆగస్టు 12(ప్రజా జ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం....చెట్లకు తీగలు చుట్టడం, మేకులు కొట్టడం వల్ల చెట్ల పెరుగుదలకు ఆటంకం ఏర్పడుతోంది. తీగలు కట్టిన చోట గాట్లు పడి, ఎదుగుదల లేక ఒక్కోసారి గాలి దుమారానికి విరిగి పడే ప్రమాదం ఉంది. చెట్లకు పెద్ద పెద్ద ప్రకటన బోర్డులు ఏర్పాటు చేయటంతో గాలులకు రోడ్డుపై పడిపోతూ వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. వీటన్నింటికి నిలుపుదల చేయుటకు కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. వృక్షాలకు ఉన్న ప్రకటన బోర్డులు, మేకులు, తీగలుతొలగించడానికి 'సర్వీసు టూ వనదేవత " పేరిట వృక్షాలను కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. చెట్లకు ఉన్న తీగలు, మేకులు తక్షణం తొలగించాలని ఎంపీడీవోలకు ఆదేశాలు జారీ చేశారు. జూలూరుపాడు అధికార యంత్రాంగం మండలంలో ఉన్న చెట్లకు ఉన్న ప్రకటన బోర్డులు, తీగలు, మేకులు తొలగిస్తున్నారు. జూలూరుపాడు మండలంలో చర్యలు ముమ్మరంగా చేపట్టారు. జూలూరుపాడు ఎంపీడీవో తాళ్లూరి. రవి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు వినోబానగర్, సాయిరాం తండా, పడమటి నరసాపురం ఏరియాల్లో రోడ్డు పక్కన ఉన్న చెట్లకు ఉన్న తీగలు, మేకులు తొలగించారు. ఈ ప్రక్రియ రెండు రోజుల్లో పూర్తి చేసి తమ కార్యాలయం గ్రూపుల్లో ఫొటోలు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. సమస్య పునరావృతమైతే సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకోనున్నారు. రోడ్డుపక్కన వృ క్షాలపై పంచాయతీ సిబ్బంది. అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయనున్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

- పాఠశాలలు, హాస్పటల్ లు ఆకస్మికంగా పరిలించిన ఎమ్మెల్యే
- ఐటీసీ సహకారంతో గిరిజన విద్యార్థులకు సైకిల్ ల పంపిణీ
- 52 లక్షల రూపాయల సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం






**పినపాక, ఆగస్టు 12(ప్రజాజ్యోతి):** పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ఆయన పినపాక మండలంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి పర్యటించారు.తోగ్గూడేం, పినపాక, బోటిగూడెం, ఉప్పాక గ్రామపంచాయతీల లో 52 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. తోగూడెం గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించారు.అక్కడ విద్యార్థులతో ముచ్చడించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు విద్యా బోధన సక్రమంగా నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. రోగులను అడిగి అందుతున్న సౌకర్యాలను తెలుసుకున్నారు. అనంతరం వైద్యుడు దుర్గాభవాని, మధులను అడిగి హాస్పిటల్లో సమస్యలు తెలుసుకున్నారు. హాస్పిటల్ సమస్యలు తమ దృష్టికి తీసుకొని వస్తే నిధులు మంజూరు చేస్తామని తెలియజేశారు. పినపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐటిసి అందిస్తున్న సైకిళ్లను ఐటీసీ యాజమాన్యం చెంగల్ రావు తో కలిసి గిరిజన విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యా రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలియజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వంట షెడ్, ప్రహరికి నిధులు మంజూరు చేస్తున్నట్లుగా తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు పాఠశాలలకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో మాట్లాడారు.మంజూరు అయినటువంటి ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేసుకోవాలని, అర్హులైన ప్రతి పేదవాడికి ఇందరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో మంజూరై అసంపూర్తిగా ఉన్న ఇల్లులను సైతం పూర్తిచేసి పేదలకు అందిస్తామని వాటికి సైతం నిధులు మంజూరు చేసినట్లుగా తెలియజేశారు. ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. అధికారులు పనులలో అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గొంది గోపాలకృష్ణ, ఎంపీడీవో సునీల్ శర్మ, పంచాయతీరాజ్ డివో వైశ్య నాయక్ గారు, పిఆర్ ఏఈ వంశీ, కరెంట్ ఏ ఈ వేణుగోపాల్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు కొనసా ఆనంద్, మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, పినపాక మాజీ సర్పంచ్ లు నాగేశ్వరరావు , తోలెం కళ్యాణి , కొర్స కృష్ణం రాజు, ఈసం భవతి, కాంగ్రెస్ నాయకులు మధ్యల సమ్మయ్య , గంగి రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి , వెంకట రెడ్డి , ఉడుముల లక్ష్మారెడ్డి , సాంబ , బుల్లి రెడ్డి , గట్టయ్య , రాజేష్ , వెంకటేశ్వర్లు , మధుసూదన్ రెడ్డి , సతీష్ చారి , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింహాద్రి , మనోజ్ , సాయి , చందర్ రావు , మండల నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## సీఎం ఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం





**టేకులపల్లి,ఆగస్టు12,ప్రజాజ్యోతి:** టేకులపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా 97 మంది లబ్దిదారులకు 33,10,000 /– ముప్పె మూడు లక్షల పదివేలు చెక్కులను లబ్దిదారులకు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య పంపణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు అనారోగ్య బారిన పడి ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య చికిత్సలు నేర్చుకున్న వారికి సిఎం ఆర్ఎఫ్ నిధులు అండగా నిలుస్తాయని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుల కోరం సురేందర్, ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్, మండల నాయకులు ఈది గణేష్, పోశాలు, రెడ్యానాయక్, శంకర్, బానోత్ రవి,మధురెడ్డి, శంకర్,భద్రు, మంగీలాల్,చందర్ సింగ్, సంజయ్,బోడ సరిత,సునీల్,కాలే ప్రసాద్, నర్సింగ్ లక్ష్మయ్య, శంకర్, ఈశ్వర్, చంటి, నవీన్, సురేందర్,వెంకట్, శివాజీ, హనుమంతు,సుధీప్ పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల పై ప్రభుత్వాలకి చిత్తశుద్ధి లేదు

**చర్ల, ఆగష్టు 12:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం పార్టీ మండల కమిటీ సమావేశం చర్ల మండల పార్టీ అధ్యక్షులు గోగీకార్ రామ్ లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి పార్టీ భద్రాచలం నియోజకవర్గం అసెంబ్లీ అధ్యక్షులు కొండా చరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగ కొండా చరణ్ మాట్లాడుతూ బీసీ లకు రిజర్వేషన్లు సాధించడంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ కి కేంద్రంలోని బిజెపి సర్కార్ కి చిత్తశుద్ధి లేదని అన్నారు . బీఎస్పీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్సీరామ్ పోరాట ఫలితంగా వీపీ సింగ్ సర్కార్ బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు ప్రకటించినప్పుడు ఈ రిజర్వేషన్ ప్రకటనకు వ్యతిరేకంగా బిజెపి ఆందోళన పోరాటాలు చేసిందని తెలియజేశారు. కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉండి ఇప్పటివరకు బీసీలకు చట్టసభల్లో అవకాశం లేకుండా కాంగ్రెస్ బిజెపి పార్టీలు చేస్తున్నాయని అన్నారు. బీసీలను మోసం చేసుకున్న కాంగ్రెస్ బిజెపి లను నమ్మొద్దని బీఎస్పీగా పిలుపునిస్తున్నామని తెలిపారు.బీఎస్పీ స్పష్టంగా బీసీ రిజర్వేషన్ల పట్ల బీసీల అభివృద్ధి పట్ల బీసీలకు సామాజిక న్యాయం జరపడం పట్ల చిత్తశుద్ధితోటి పార్టీ పుట్టినప్పటి నుండి ఇప్పటివరకు పోరాటం చేస్తుందని అన్నారు.అంబేద్కర్ ఆర్టికల్ 340 ద్వారా బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని భారత రాజ్యాంగం తెలుపుతున్నప్పటికీ నాడు నెహ్రూ ప్రభుత్వం ఇందిరా సర్కారు బీసీ రిజర్వేషన్లు తుంగలో తొక్కాయి అని విమర్శించారు . అగ్ర వర్ణాలకు ఎన్నో పార్టీలు ఉన్నాయని బీఎస్పీ కేవలం బీసీల కు సామాజిక న్యాయం కోసం రాజకీయ ప్రాతినిధ్యం చట్టసభల్లో కల్పించటం కోసం ఏర్పాటు చేసిన పార్టీ అని అన్నారు. అగ్రవర్ణ పార్టీలు భారత రాజ్యాంగాన్ని మార్చేసే కుట్రలు చేస్తున్నాయని భారత రాజ్యాంగం ద్వారా ఫలాలు పొందుతున్న బహుజన జాతులు ఐక్యంగా భారత రాజ్యాంగ రక్షణకై బీఎస్పీ తోటి కలిసి రావాలని బి.ఎస్.పి కి అధికారం ఇవ్వడం ద్వారానే బిసి లకు న్యాయబద్ధంగా రాజకీయంగా అన్ని రంగాల్లో రిజర్వేషన్లు అమలు జరగడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు కొండా కౌశిక్, పార్టీ మండల కార్యదర్శి గుర్రాల విజయ్ కుమార్ ,పార్టీ మండల కోశాధికారి చెన్నం మోహన్, పార్టీ మండల ఈసీ నెంబర్ ఎస్కే జహీరుద్దీన్, పార్టీ మండల ఈసీ నెంబర్ ఎం సందీప్ ,తదితరులు పాల్గొన్నారు .



# శిశు మరణాలను అరికట్టడం అందరి బాధ్యత : కలెక్టర్



**పాల్వంచ కలెక్టరేట్ ,ఆగష్టు 12,ప్రజాజ్యోతి :**జిల్లా పరిధిలో శిశు మరణాలను పూర్తిగా నివారించేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, ఆశా కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ట్రైనీ కలెక్టర్ శ్రీ సౌరభ్ శర్మ తో కలిసి శిశు మరణాల పర్యవేక్షణ మరియు ప్రతిస్పందన కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ సంవత్సరం జిల్లాలో నమోదైన 7 శిశు మరణాలపై వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు, జిల్లా వైద్య అధికారులు, వైద్య నిపుణులు, ఫీల్డ్ సిబ్బంది సమగ్ర సమీక్ష నిర్వహించారు. మరణాలకు గల కారణాలను విశ్లేషించి, భవిష్య త్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించి కఠినంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ప్రాణం అమూల్యమని,సమయానికి తీసుకునే జాగ్రత్తలు శిశువుల ప్రాణాలను కాపాడగలవని ఆయన అన్నారు.మహిళలు గర్భం దాల్చిన నాటి నుండి ప్రసవం వరకు అవసరమైన అన్ని వైద్య పరీక్షలు సమయానికి చేయించుకునేలా గ్రామస్థాయిలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తరచుగా గర్భిణీల ఇళ్లను సందర్శించాలి. రక్తహీనత నివారణకు పౌష్టికాహారం, అవసరమైన మందులు అందేలా చూడాలి. అంగన్వాడి సిబ్బంది పౌష్టికాహారంపై మార్గదర్శకాలు ఇవ్వడంతో పాటు గర్భిణీల రిజిస్ట్రేషన్, ఆరోగ్య వివరాలను సక్రమంగా నమోదు చేయాలి. హై రిస్క్ గర్భిణీలకు ప్రత్యేక పర్యవేక్షణ, సమయానికి వైద్య సేవలు అందించాలి. గిరిజన మరియు గుత్తికోయల ప్రాంతాల్లో పిల్లల ఆరోగ్యం, తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా నిమోనియా పై అవగాహన కల్పించేందుకు వారికి అర్థమయ్యే విధంగా వీడియోలు, కార్యక్రమాలు రూపొందించాలని ఆదేశించారు. స్థానిక వెదురు వంటి వనరులను వినియోగించి ఆరోగ్య సంరక్షణకు అనువైన వస్తువులు తయారు చేసే శిక్షణ ఇవ్వాలని సూచించారు. శిశువులకు మొదటి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలు అందించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని, దీనిపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. శిశు మరణాల నియంత్రణకు ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, విధానాల అమలు మరియు వైద్య సేవలు అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు.సమావేశం అనంతరం జిల్లా వ్యాప్తంగా క్షయవ్యాధి (టీబీ) నివారణ మరియు అవగాహన కోసం రూపొందించిన గోడపత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, వైద్య నిపుణులు, వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి : కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**పాల్వంచ కలెక్టరేట్ ,ఆగష్టు 12,ప్రజాజ్యోతి :** పాల్వంచలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల అభివృద్ధి కోసం చేపట్టిన పనులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మంగళవారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు సౌకర్యవంతమైన, ఆరోగ్యకరమైన, శుభ్రమైన విద్యావాతావరణం కల్పించడమే లక్ష్యం అని అందుకోసం ప్రతి పనిని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.కలెక్టర్ పాఠశాల ప్రవేశ ద్వారం నుండి డైనింగ్ హాల్ వరకు, అక్కడి నుండి వసతిగృహం వరకు విద్యార్థులు సులభంగా, సురక్షితంగా నడవడానికి అనువుగా పాదచార మార్గం (పాత్‌వే) నిర్మాణానికి సివిల్ విభాగం అధికారులను ఆదేశించారు. పాఠశాల ప్రాంగణం అందంగా, ఆహ్లాదకరంగా మారేందుకు చుట్టూ నీడనిచ్చే పెద్ద చెట్లు, వెదురు మొక్కలు నాటడంతో పాటు పండ్ల చెట్లు, ఔషధ మొక్కలను ప్రణాళికబద్ధంగా పెంచాలని సూచించారు. ఈ మొక్కలు విద్యార్థుల ఆరోగ్యానికి, పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడేలా సంరక్షణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని స్పష్టం చేశారు.డైనింగ్ హాల్‌లో విద్యార్థుల సౌకర్యార్థం డైనింగ్ టేబుల్స్, కుర్చీలు ఏర్పాటు చేయడంతో పాటు, వ్యర్థ పదార్థాల సమర్థమైన నిర్వహణ కోసం కంపోస్ట్ పిట్స్ నిర్మాణం, చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేయడానికి ప్రత్యేక బుట్టలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీ సహకారంతో ఇప్పటికే చెత్త బుట్టలను అందుబాటులో ఉంచినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో మునగ, కరివేపాకు వంటి ఉపయోగకరమైన మొక్కలను నాటారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా, వాటి పెరుగుదల కోసం నిరంతర పరిరక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ప్రత్యేకంగా సూచించారు.కలెక్టర్ మాట్లాడుతూ సిఎస్ఆర్ విభాగం మరియు సివిల్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న అన్ని అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థులకు మరింత మెరుగైన వసతులు కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ సుజాత, పాఠశాల ప్రిన్సిపల్ మైథిలి, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, నవభారత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి మహిళ స్వయం సహాయక సంఘం లో సభ్యురాలు గా ఉండాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ .






**పాల్వంచ కలెక్టరేట్ , ఆగష్టు 12,ప్రజాజ్యోతి** మహిళల ఆర్థిక, సామాజిక స్థిరత్వం సాధనలో భాగంగా జిల్లాలో ఇందిర మహిళా శక్తి కార్యక్రమం క్రింద అర్హులైన మహిళలు, వృద్ధ మహిళలు, దివ్యాంగులు మరియు కిషోర బాలిక లను స్వయం సహాయక సంఘాలలో చేర్చేందుకు మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ఇప్పటి వరకు స్వయం సహాయక సంఘాలలో లేని అర్హులైన గ్రామీణ మహిళలను గుర్తించి, వారిని SERP ఆధ్వర్యంలో ఋణ సౌకర్యాలు, జీవనోపాధి అవకాశాలు, చిన్నతరహా వ్యాపారాల ప్రోత్సాహం వంటి కార్యక్రమాలకు అనుసంధానించాల్సిన అవస రం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడమే కాకుండా, గ్రామీణ సమాజంలో వారి స్థానాన్ని మరింత బలపరచాలని లక్ష్యంగా పెట్టుకుందని ఆయన అన్నారు.అందులో భాగంగా 60 ఏళ్లు పైబడిన వృద్ధ మహిళలతో 10–15 మంది సభ్యుల వృద్ధ స్వయం సహాయక సంఘాలు, దివ్యాంగులతో 5–15 మంది సభ్యుల ప్రత్యేక సంఘాలు, అలాగే 15–18 సంవత్సరాల వయస్సు గల కిషోర బాలికలతో 10–15 మంది సభ్యుల సంఘాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సంఘాల ద్వారా వారికి ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక సాయం, శిక్షణ వంటి సదుపాయాలను అందించి, వారిని సమాజంలో మరింత చురుకుగా నిలిపేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లాలో ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి గ్రామ స్థాయి సహాయక సిబ్బంది, సి సి లు, ఏం ఎస్ ఓబీ లు చురుకుగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అర్హురాలికి ఈ పథకం గురించి అవగాహన కల్పించడంతో పాటు, సంఘాలలో చేరడానికి అవసరమైన సదుపాయాలను అందించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు.ఈ సదస్సులో డి ఆర్ డి ఓ విద్యా చందన గ, అధనపు డి ఆర్ డి ఓ నీలేష్ , మహిళా శిశు సంక్షేమ అధికారి శ్ స్వర్ణలత లెనినా ,ఎల్డియం రామిరెడ్డి , అడల్ట్ ఎడ్యుకేషన్ డి డి అనిల్ , జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుజాత , డీపీఎం లు, ఏపీఎం లు, సీసీ లు, ఏం ఎస్ ఓబీ లు పాల్గొన్నారు.

## భద్రాద్రిలో వ్యాపారులకు జీఎస్టీ అవగాహన సమావేశం



**భద్రాచలం టౌన్, ఆగష్టు 12(ప్రజాజ్యోతి ):**భద్రాచలంలోని వ్యాపారస్తులకు జీఎస్టీ పై అవగాహన కల్పించడానికి జీఎస్టీ అధికారులు మంగళవారం భద్రాద్రి ఛాంబర్ ఆఫ్ కామర్స్ మరియు ది రైస్ అండ్ కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ హాల్ నందు జీఎస్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జీఎస్టీ సూపర్డెంట్ జి. సుశాంత్ రెడ్డిమాట్లాడుతూ వ్యాపారస్తులకు జీఎస్టీ పై ఉన్న పాలు సందేహాలను వివరించారు. అంతేకాకుండా జివిస్టి చెల్లింపులు ద్వారా దేశాభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ సమావేశంలో జీఎస్టీ ఇన్స్పెక్టర్ ఎన్ మధు సీతారామ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చారుగుండ్ల దేవిప్రసాద్, చారుగుళ్ల శ్రీనివాస్, అకౌంట్ ప్రాక్టీషనర్లు పసుమర్తి సత్యనారాయణ, రాంబాబు, జీఎస్టీ హవల్దార్ శివాలాల్ పలువురు వ్యాపార ప్రముఖులు పాల్గొన్నారు.

## సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం కేంద్ర కమిటీ ఎన్నిక



**ఇల్లందు, ఆగస్ట్ 12, ప్రజాజ్యోతి:**సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం కేంద్ర కమిటీ ఎన్నికను మంగళవారం గోదావరిఖనిలోని భవాని గార్డెన్ లో నిర్వహించారు. సెంట్రల్ కమిటీ అధ్యక్షులుగా ధరావత్ పంతుల, భూక్య రామదాసు లు పోటీ పడగా ధరావత్ పంతుల 34 ఓట్ల మెజార్టీతో అధ్యక్షునిగా విజయం సాధించారు. జనరల్ సెక్రటరీగా 11 ఏరియాల్లో వచ్చిన కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా భూక్య నాగేశ్వరరావు, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ గా ఆంగోత్ భాస్కర రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుగులోత్ దశరథ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తగూడెం రీజినల్ వైస్ ప్రెసిడెంట్ గా రామసింగారు, డిప్యూటీ జనరల్ సెక్రటరీగా భూక్య వెంకట్రావు, భూక్య కృష్ణ లు సైతం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సెంట్రల్ కమిటీ ట్రెజరర్ గా మాలోత్ రాంబాబు, బెల్లంపల్లి రీజియన్ వైస్ ప్రెసిడెంట్ గా బి. వీరన్న, రామగుండం రీజయన్ జాయింట్ సెక్రటరీగా వెంకటయ్య ను ఎన్నుకోవడం జరిగింది.

## అపోలోలో సింగరేణి ప్రత్యేక డెస్క్ ప్రారంభం

**కొత్తగూడెం (సింగరేణి), ఆగస్టు 12, ప్రజజ్యోతి :**సింగరేణి ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు సత్వర వైద్య సేవలు అందించేందుకు జూబ్లీహిల్స్‌లోని అపోలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో ప్రత్యేక డెస్క్ ప్రారంభమైంది. మంగళవారం సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్, అపోలో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీత రెడ్డి ఈ డెస్క్‌తో పాటు కొత్తగా నిర్మించిన ఏసీ విభాగాన్ని ప్రారంభించారు. ఆసుపత్రి యాజమాన్యం తెలిపిన వివరాల ప్రకారం, ఉద్యోగులు లేదా రిటైర్డ్ సిబ్బంది ఆసుపత్రికి వచ్చిన వెంటనే ఈ కౌంటర్‌లో పేరు నమోదు చేసుకుంటే నేరుగా సంబంధిత వైద్య నిపుణుల వద్దకు పంపిస్తారు. దీంతో ఎక్కువసేపు వేచి ఉండకుండా త్వరగా చికిత్స పొందే అవకాశం ఉంటుంది. ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు సంతోషకరమని సీఎండీ బలరామ్ తెలిపారు. ఉద్యోగులు ఈ సదుపాయాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ మనోహర్, సీఓఓ అపర్ణ రెడ్డి, సింగరేణి డిప్యూటీ సీఎంఓ కె. బాలకోటయ్య, అపోలో అదనపు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అబ్దుల్ వేజ్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు న్యాయం చేయాలి



**ఇల్లందు, ఆగస్ట్ 12, ప్రజాజ్యోతి :** జెకె 5 ఓసి పొడగింపు ప్రాజెక్ట్ లో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేసిన తర్వాతనే పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచించారు. మంగళవారం ఎమ్మెల్యే వ్యవసాయ భూములను కొత్తగూడెం ఆర్డీఓ, ఏరియా జియం, తహసీల్దార్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇల్లందు జెకె 5 ఓసి పొడగింపు ప్రాజెక్ట్ లో తిలక్ నగర్ పంచాయితీ పాత పూసపల్లి శివారులో ఉన్నవ్యవసాయ భూములు కోల్పోతున్నరైతులకు భూమికి నష్టపరిహారం చెల్లించాలని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలన్నారు. రైతుల భూములకు నష్టపరి హారం చెల్లించని పక్షంలో భూములను సింగరేణికి ఇచ్చేది లేదని పేర్కొన్నారు. 24 ఎకరాల్లో 16 మంది రైతులు కొన్ని ఏండ్ల నుంచి వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. అనంతరం ఆర్డిఓ కు వినతిపత్రం అందజేశారు. ఆర్డిఓ మధు, ఇల్లందు జియం వీసం కృష్ణ య్య, తహసీల్దార్ కోట రవికుమార్, అఖిల పక్షం కమిటీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## భద్రాద్రి ఆలయ ఈవోకు హౌసింగ్ బోర్డు సెక్రటరీ కేటాయింపు



**భద్రాచలం, ఆగస్టు 12,ప్రజాజ్యోతి :** భద్రాచలం ఆలయ ఈవోగా పని చేస్తున్న ఎల్.రమాదేవి ఎట్టకేలకు పదోన్నతిపై బదిలీ అయ్యారు. మంగళవారం ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇక్కడ ఆలయ ఈవోగా పనిచేసిన రమాదేవిని తెలంగాణ హౌసింగ్ బోర్డు సెక్రటరీగా నియమిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రమాదేవిని హౌసింగ్ బోర్డు సెక్రటరీగా కేటాయింపు చేయడంతో ఇక్కడ ఆలయ ఈవోగా ఆర్డీవోగా పనిచేసిన దామోదర్రావును ఎండోమెంట్ శాఖకు కేటాయించే ఉత్తర్వులు రెండు, మూడు రోజుల్లో రాను న్నట్లు ఊహాగానాలు వినవస్తున్నాయి.

## 1వ తరగతి ప్రవేశానికి లక్కీడిప్ ద్వారా ఎంపికలు



**భద్రాచలం, ఆగస్టు 12,ప్రజాజ్యోతి :** నిరుపేద గిరిజన విద్యార్థులకు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట, రామాంతపూర్ హైదరాబాద్లో ఇంగ్లీష్ మీడియంలో 1వ తరగతి ప్రవేశానికి డే స్కాలర్గా కల్పించడానికి లక్కీడిప్ ద్వారా బాల, బాలికలను ఎంపిక చేయడం జరిగిందని పీఎంఆర్సీ ఏసీఎంవో రమేష్ మంగళవారం తెలిపారు. ఐటీడీఏ సమావేశ మందిరంలో పీవో రాహుల్ ఆదేశాల మేరకు 2025-26 విద్యాసంవత్సరానికి గిరిజన సంక్షేమశాఖ ద్వారా ఆరుగురు గిరిజన విద్యార్థులకు అందులో కోయ-3, లంబాడ-2, మిగిలిన గిరిజన కులాల వారికి ఒకటి చొప్పున లక్కీడిప్ ద్వారా కమిటీ సభ్యుల సమక్షంలో ఎలాంటి పొరపాటు జరగకుండా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. భూక్యా రామ్జీదీక్షిత్, కల్తీ బేబికీర్తి, చందా గీత సమీక్ష, మర్మం యశ్వంత్లు ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులు సరైన ధృవపత్రాలు సమర్పించకపోతే వారి స్థానంలో వెయిటింగ్లో ఉన్న వారికి సీట్లు కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పీజీహెచ్ఎం నర్సింహారావు, పర్యవేక్షకురాలు ప్రమీలబాయ్, సిబ్బంది రామకృష్ణారెడ్డి, రంగయ్య, మణికుమార్ పాల్గొన్నారు.

## భారజల కర్మాగార సెక్యూరిటీ సిబ్బందిని అభినందించిన:డీఎస్పీ రవీందర్ రెడ్డి



**అశ్వాపురం, ఆగస్టు 12,ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం డిఎస్పీ కార్యాలయంలో సెక్యూరిటీ గార్డ్ లను అభినందించిన డీఎస్పీ రవీందర్ రెడ్డి. అశ్వాపురం. మణుగూరు డివిజన్లో గల కర్మాగారాలలో ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది గా పనిచేస్తున్న వారి సేవలు అమోహం అని మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి కొనియాడారు. మంగళవారం ఆయన కార్యాలయంలో బి టి పి ఎస్ సింగరేణి, బారాజల కర్మాగారం ఉద్యోగుల నివాస కేంద్రమైన గౌతమి నగర్ కాలనీలో పనిచేస్తున్న సెక్యూరిటీ సిబ్బంది కర్మగారాల ఉద్యోగులతో ఆయన ప్రత్యక్ష సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సెక్యూరిటీ సిబ్బంది విధులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ సెక్టార్ల ద్వారా ఆయా కర్మాగారాలలో సెక్యూరిటీ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తూ అంకిత భావంతో పనిచేయడాన్ని ఆయన అభినందించారు. ఉద్యోగం ఏదైనాప్పటికీ ఇష్టంతో పని చేసినప్పుడే మెరుగైన ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు. కర్మగారాలలో విధులు నిర్వహించడం అంటే అందులోని ఆస్తిపాస్తులకు పర్యవేక్షిస్తూ, కాపాడుతూ భరోసాని ఇవ్వడమే అన్నారు..బారజల సెక్యూరిటీ సిబ్బందిని అభినందించిన హెవీ వాటర్ ప్లాంట్ కాలనీలో సెక్యూరిటీగా పనిచేస్తున్న ఉద్యోగుల పనితీరు బేసిక్ గా ఉందని మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి అభినందించారు. ఇటీవల కాలనీలో ఓ ఉద్యోగి ఇంట్లో దొంగలు ప్రవేశించిన నేపథ్యంలో సెక్యూరిటీ సిబ్బంది వారి కదలికలను పసిగట్టి ఇంట్లో ప్రవేశించిన దొంగలను పట్టుకునేందుకు ప్రయత్నించిన తీరు ఆసక్తికరంగా ఉందన్నారు సిబ్బంది అప్రమత్తంగా ఉండటంతో పెద్ద ఎత్తున ఆస్తి నష్టం జరగకుండా కాపాడారని ఆయన అన్నారు. అదేవిధంగా భారజల ఉద్యోగులు సుదూర ప్రాంతాలకు వెళితే వారి వారి నివాస వివరాలను సెక్యూరిటీ సిబ్బందికి, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు. తద్వారా మీ ఇళ్లకు మీ సంపూర్ణ రక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మణుగూరు సిఐలు అశోక్ రెడ్డి,నాగబాబు, బార జల సెక్యూరిటీ ఏ యస్ ఓ పి రమణబాబు,, మురళి మాన్ పవర్ ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## ట్రైబల్ మ్యూజియం రూపకల్పనకు కృషిచేసిన పీవోకు ప్రత్యేక అభినందన

- వైద్య ఆరోగ్యశాఖ మేనేజింగ్ డైరెక్టర్ రమ్య



**భద్రాచలం, ఆగస్టు 12,ప్రజాజ్యోతి :** గిరిజన తెగల గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు అంతరించిపోకుండా నేటి యువత తెలుసుకునేలా ట్రైబల్ మ్యూజియంను రూపకల్పన చేసిన ఐటీడీఏ పీవో రాహుల్ను వైద్య ఆరోగ్యశాఖ మేనేజింగ్ డైరెక్టర్ రమ్య ప్రత్యేకంగా అభినందించారు. మంగళవారం ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఆమె కుటుంబసభ్యులతో కలిసి సందర్శించి మ్యూజియంలో కళాఖండాలు, పెయింటింగ్ చిత్రాలను తిలకించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 15వ ఏటనే హైదరాబాద్ నుంచి అమెరికా వెళ్లి అక్కడ కోవెల కళానిధి కూచిపూడి సంస్థను స్థాపించి భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలను, భరతనాట్యాన్ని అమెరికా ప్రజలకు శిక్షణ ఇచ్చి సాంప్రదాయాలు అంతరించిపోకుండా కాపాడుతున్నట్లు తెలిపారు. భద్రాద్రి రాముడిని దర్శించుకుని కొత్తగా ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియంను సందర్శించుకోవడం జరిగిందని, గిరిజన ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలు, కట్టుబాట్లు అంతరించిపోకుండా నేటితరం యువతకు తెలిసేలా మ్యూజియం ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. గిరిజన వంటకాలు, కళాఖండాలు, పెయింటింగ్ చిత్రాలు చాలా బాగున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం ఇన్చార్జ్ వీరాస్వామి, నిర్వాహకులు మాధవి, రుక్మిణి, జైపాల్రెడ్డి, సుధారాణి, సీతారామలక్ష్మి , కమల, కృష్ణవేణి, రమాదేవి, భారతి పాల్గొన్నారు.

## రక్షాబంధన్ కు ఆర్టీసీ ఆదాయం రూ. 1.43కోట్లు : డీఎం తిరుపతి



**భద్రాచలం, ఆగస్టు 12, ప్రజజ్యోతి :** భద్రాచలం ఆర్టీసీ డిపో నుంచి రక్షాబంధన్ పురస్కరించుకుని నాలుగు రోజుల పాటు బస్సు సర్వీసులు నడపడంతో రూ.1.43 కోట్ల ఆదాయం వచ్చిందని ఆర్టీసీ డీఎం తిరుపతి అన్నారు. మంగళవారం డిపో ఆవరణలో ఆర్టీసీ ఉద్యోగులను అభినందించి మిఠాయిలు పంచిపెట్టారు. 8, 9, 10, 11 తేదీల్లో ఆర్టీసీ బస్సు సర్వీసులు నడపగా 8న 62వేల కిలోమీటర్లకు రూ.33లక్షలు, 9న 61వేల కిలోమీటర్లకు రూ.42లక్షలు, 10న 48వేల కిలోమీటర్లకు రూ.42 లక్షలు, 11న 58వేల కిలోమీటర్లకు రూ.39లక్షలు ఆదాయం వచ్చిందని, మొత్తం మీద రూ.1.43కోట్లు ఆదాయం ఆర్టీసీకి వచ్చిందని తెలుపుతూ ఉద్యోగుల పనితీరును ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం కల్చరల్ , ఆగస్టు 12,ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో స్వామివారికి అర్చకులు నిత్యకల్యాణం నిర్వ హించారు. మంగళవారం తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్ర భాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్య పూజలు నిర్వహించారు. గాలి గోపురానికి అభిముఖంగా ఉన్న ఆంజనేయస్వామి వారికి ఉదయం పంచామృతాభిషేకం చేసి తమలపాకులు, సింధూరంతో పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం నిర్వహించారు. అనంతరం కల్యాణంలో పాల్గొన్న జంటలకు శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

## అభివృద్ధి పనులు, నర్సరీలను పరిశీలించిన ఎంపీడీవో మల్లీశ్వరి





**టేకులపల్లి,ఆగష్టు12,ప్రజాజ్యోతి :** టేకులపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి బైరు మల్లేశ్వరి మంగళవారం గంగారం, లచ్చగూడెం , కిష్టారం, బర్లగూడెం, చింతోని చిలక,ముత్యాలంపాడు క్రాస్ రోడ్ పంచాయతీలను సందర్శించి పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించడం జరిగింది.చింతొనిచెలక గ్రామపంచాయతీ పరిధిలోని గుత్తి కోయల ఆవాసమైన సర్వన బోడు గ్రామాన్ని సందర్శించి వారితో నీటి సమస్యలు ఇతర సదుపాయాల గురించి అడిగి తెలుసుకోన్నారు.గంగారం గ్రామం లో నర్సరీ,ఇంకుడు గుంటలను పరిశీలించారు. లచ్చగూడెం గ్రామంలో పల్లె ప్రకృతి వనాన్ని,నర్సరీ, చెరువులను పరిశీలించడం జరిగింది.కిష్టారం గ్రామంలో సందర్శించి అంగన్వాడి సెంటర్ ని పిల్లలకి భోజన వివరాలు,నర్సరీని పరిశీలించడం జరిగింది. బర్లగూడెం, మోట్లగూడెం గ్రామంలో రాయపాడు బ్రిడ్జిని పరిశీలించి వరద ప్రవాహాన్ని గ్రామస్తులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి జక్కుల గణేష్గాంధీ, ఏపీవో కాళంగి శ్రీనివాస్, కార్యదర్శులు కవిత, అనిల్, సునీల్ ,సతీష్, జీవన్ టెక్నికల్ అసిస్టెంట్ భీముడు, క్షేత్ర సహాయకులు సత్యనారాయణ, సరిత తదితరులు పాల్గొన్నారు.

# నాచారం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణలో ఎమ్మెల్యే జారె

- ముఖ్య అతిథిగా మంత్రి తుమ్మల

**దమ్మపేట,ఆగస్టు 12 (ప్రజా జ్యోతి):** దమ్మపేట మండలం, నాచారం గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగు సినీ పరిశ్రమ మహానటుడు, స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ, నందమూరి తారక రామారావు ప్రజాసేవలో నిలిచిన మహానుభావులని ఆయన స్ఫూర్తి తరతరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. మంత్రి తుమ్మల మాట్లాడతూ తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహానుభావుడు అని,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా ఆయన చేసిన సేవలు మరువలేనివి అభివర్ణించారు.



## కార్మిక వర్గ పక్షపాతి కెఎల్ మహేంద్ర



**ఇల్లందు టౌన్, ఆగస్ట్ 12, ప్రజాజ్యోతి :** కార్మిక వర్గ పక్షపాతి కెఎల్ మహేంద్ర అని,కంపెనీ లాబాల వాట ఇప్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని ఏఐటియుసి డిప్యూటి ప్రధాన కార్యదర్శి కె సారయ్య అన్నారు. మంగళవారం స్థానిక విఠల్ రావు భవన్ లో కెఎల్ మహేంద్ర 18 వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేంద్ర ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి వందేమాతరం ఉద్యమంలొ పాల్గొన్నారని, 1942లో భారత కమ్యూనిస్టు పార్టీలో చేరి రాష్ట్ర వ్యాప్తంగా పార్టీని బలోపేతం చేసేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహించారని పేర్కొన్నారు. స్వాతంత్రం అనంతరం తెలంగాణ ప్రాంతంలో నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నల్లమల గిరిప్రసాద్ నడిపిన గేరిల్లా పోరు తెలంగాణ రైతాంగం సాయుధ పోరాటంలో పాల్గొని రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన సాయుధ పోరాట యోధుడు మహేంద్ర అని, దేశంలో కార్మిక వర్గానికి నాయకత్వం వహిస్తూ, ప్రపంచ కార్మిక సంఘాల కు అద్యక్షునిగా కొనసాగి ప్రపంచంలో కార్మిక వర్గానికి అనేక హక్కులు సాదించిన ఘనుడు అన్నారు. 1970 నుంచి 1982 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్సీగా కొనసాగి పేద ప్రజలు, కార్మికులకు అనేక సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కు 1984 నుంచి 2001 వరకు అద్యక్షునిగా కొనసాగుతూ ఏ ప్రభుత్వం రంగ సంస్థల్లో లేని కంపెనీ లాబాల వాట 10 శాతం సాదించి యాజమాన్యం, ప్రభుత్వంతో ఐడి యాక్టు 12/3 అగ్రిమెంట్ చేసి లాబాల వాటా బాట వేసినారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బందం నాగయ్య, పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్, బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్, ఉపాద్యక్షులు దాసరి రాజారాం, ఫిట్ కార్యదర్శులు బానోత్ బాలాజీ, నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, దాట్ల వెంకటేశ్వర్లు, యుగేందర్, బొల్లెద్దుల శ్రీనివాస్, మంగపతి, షెక్ వలి, అజ్మీరా కిషోర్, దాట్ల శ్రీకాంత్, ఎన్ ఐలయ్య, వాసం వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, రంజిత్ కుమార్, ఇబ్రహీం, హుసేన్, వల్లాల రాజమొగిలి, వీరస్వామి, ముఖేష్ పాసి, టి వెంకటేశ్వరరావు, చావా కృష్ణ, అరేకల లక్ష్మణ్ రావు, దండి రేవంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు నియంత్రించుటకు సహకరించండి

- సిఐ శ్రీలక్ష్మి



**జూలూరు పాడు, ఆగష్టు 12(ప్రజా జ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశానుసారం, మంగళవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో జూలూరుపాడు పోలీస్ స్టేషన్ ఆవరణలో జూలూరుపాడు సి.ఐ శ్రీమతి లక్ష్మి గారు మరియు జూలూరుపాడు ఎస్సై బాదావత్ రవిలు కలిసి మండలంలో ఉన్న వర్తక, వాణిజ్య వ్యాపారులతో సమావేశం నిర్వహించినారు. ఈ సమావేశంలో మండలంలో ఉన్న ప్రతి ఒక్క వాణిజ్య వర్తక, వ్యాపారపు షాపుల వారు తమ షాపు ఎదుట సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా దొంగతనాలు జరగకుండా అడ్డుకట్ట వేయవచ్చునని, ఏదైనా చెడు ఘటనలు జరగకుండా ఉంటాయని, తద్వారా శాంతి భద్రతల పరిరక్షణకు అందరము కృషి చేసిన వారవుతామని, ప్రతి ఒక్క పౌరుడు పోలీసులాగా భావించి, శాంతి భద్రతల పరిరక్షణలో కృషి చేయాలని, ఈ సందర్భంగా తెలియజేసినారు.

## ఈత,తాటి ప్లాంటేషన్ ప్రారంభించిన ఎంపీడీవో విజయభాస్కర



**పాల్వంచ(రూరల్), ఆగష్టు 12,ప్రజా జ్యోతి:** జగన్నాధపురం,నారాయణరావుపేట ఎస్సీ కాలనీ గ్రామపంచాయతీల పరిధిలో గల నరసమ్మ కుంట,గోపాలరావు చెరువు కట్టలపై ఈత,తాటి ప్లాంటేషన్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి,ఎక్సైజ్ ఎస్ఐ యం.సరిత,ఎంపీఓ చెన్నకేశవులు, ఏపీవో పోరండ్ల రంగా,ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ బిక్షం,లక్ష్మీనారాయణ సాంకేతిక సహాయకులు లక్ష్మి, గ్రామపంచాయతీ కార్యదర్శులు నవీన్,ప్రవీణ్,రవి క్షేత్ర సహాయకులు శంకర్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో సింగరేణి అధికారుల నిరసన

**కొత్తగూడెం (సింగరేణి), ఆగష్టు 12, ప్రజాజ్యోతి :** కోల్ మైన్ అధికారుల సంఘం పిలుపుమేరకు మంగళవారం సింగరేణి అధికారులు కంపెనీ పరిధిలోని అన్ని ఏరియాలతో పాటు ప్రధాన కార్యాలయం ముందు అధికారులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. సంస్థ అధికారిక ఉద్యోగులకు పీఆర్పీ (పర్ఫామెన్స్ రిలేటెడ్ పే )చెల్లింపులు గత రెండు ఆర్థిక సంవత్సరాలుగా ఆలస్యమవడంపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారుల వాదన ప్రకారం, 2022–23, 2023 – 24 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన పీఆర్పీ మొత్తాలు ఇప్పటివరకు విడుదల కాలేదు. సాధారణంగా పీఆర్పీ లెక్కింపు బేసిక్ పే + డియర్నెస్ అలవెన్స్ వార్షిక మొత్తంపై నిర్ణయించిన శాతం (సుమారు 20%)తో, పనితీరు సూచిక ను గుణించడం ద్వారా చేస్తారు. ఈ లెక్క ప్రకారం, మధ్యస్థాయి అధికారికి ఒక్కో ఏడాదికి సుమారు రూ. 2 లక్షలకుపైగా రావాలి. అయితే ఈ మొత్తాలు రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని కోల్ ఇండియా సబ్సిడియరీల్లో పీఆర్పీ చెల్లింపులు తక్షణమే జరిగితే, తెలంగాణ ప్రభుత్వంలో మెజారిటీ వాటా కలిగిన సింగరేణి అధికారులు మాత్రం చెల్లింపుల కోసం ఎదురుచూస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర భాగస్వామ్యం ఉండడం వలన బడ్జెట్ ఆమోదం, ఆడిట్, అనుమతుల ప్రక్రియలు పొడవుకావడం ప్రధాన కారణమని వారు పేర్కొన్నారు. దీనితో పాటు అదనంగా, (ఎన్సిడబ్ల్యుఎ) కింద కార్మికులకు వర్తించే ఫ్రీ ఎలక్ట్రిసిటీ, ఐఐటి / ఐఐఎం చదువుతున్న పిల్లల ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి సదుపాయాలు అధికారులకు కూడా వర్తించాలని డిమాండ్ చేశారు. పిఆర్పీ చెల్లింపులు, దీర్ఘకాలిక పదోన్నతులు, ఇతర పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే, ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం, కంపెనీ యాజమాన్యం తక్షణమే స్పష్టమైన చెల్లింపు షెడ్యూల్ ప్రకటించి, రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న అధికారుల హక్కును చెల్లించాలని వారు స్పష్టం చేశారు. మరో రెండు రోజుల పాటు ఈ నిరసనలు కొనసాగుతాయని వారు సిఎంఓఐ అధికారిక బృందం తెలిపింది.



## విద్యుత్ ప్రమాదంలో మరణించిన వారికి నష్టపరిహారం

- బాధిత కుటుంబాలకు రూ.30 లక్షలు నష్టపరిహారం అందించిన ఏ డి ఈ వెంకటరత్నం



**అశ్వారావుపేట, ఆగస్టు 12, ప్రజా జ్యోతి:** మండలంలో 2024 – 25వ సంవత్సరం లో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మరణించిన కుటుంబాలకు ఏడిఈ వెంకటరత్నం తెలంగాణ ఉత్తర విద్యుత్ సంస్థ నుండి అందిన రూ.30 లక్షలను నష్ట పరిహారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ విషయంలో ప్రజలు ప్రమాదాలకు లోను కాకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులు ఆయిల్ ఫామ్ తోటల్లో పనిచేసేటప్పుడు, గెలలు తిసేట ప్పుడు విద్యుత్ తీగలతో జాగ్రత్తగా ఉండాలన్నారు. గృహ అవసరాలకు సైతం ఐ ఎస్ ఐ మార్క్ కలిగిన నాణ్యమైన విద్యుత్ పరికరాలను వినియోగించాలని, ఉతికిన బట్టలు ఆరబెట్టుకోవడానికి ఐరన్ తీగలు వాడకుండా నైలాన్ దారాన్ని వాడుకోవాలని సూచించారు. రైతులు తమ పశువులని విద్యుత్తు లైన్స్ కింద ట్రాన్స్ఫార్మర్ దగ్గరలో ఉంచకూడదని, వర్షాలు పెనుగాలుల సమయంలో విద్యుత్ తీగలు తెగబడితే ప్రమాదం సంభవిస్తుందన్నారు. ప్రజలు తమ సూచనలు పాటిస్తూ నాణ్యమైన విద్యుత్ సేవలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట, దమ్మపేట ఏఈలు రవి, సాయి కిరణ్ ,సబ్ ఇంజనీర్లు కే విజయ్ కృష్ణ, ఎం శివశంకర్ పలువురు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో ఆదర్శం: నైనిక రజువా

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అభినందన



**కొత్తగూడెం (క్రైం), ఆగష్టు 12, ప్రజాజ్యోతి :** ప్రకృతి హరిత దీక్షలో భాగంగా వందలాది మొక్కలు నాటి, వివిధ సభలు, సమావేశాలలో పాల్గొన్న వారికి మొక్కలు అందజేస్తూ పర్యావరణ పరిరక్షణలో విశేషకృషి చేస్తున్న కొత్తగూడెం సెయింట్ మేరీస్ పాఠశాల 6వ తరగతి విద్యార్థిని నైనిక రజువాను జిల్లా ఎస్పీ బి. రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం గ్రీన్ మోటార్ వెహికిల్ గార్డెన్ వ్యవస్థాపకులు, ప్రకృతి ప్రేమికులు, సింగరేణియన్ మొక్కల రాజశేఖర్‌తో కలిసి నైనిక రజువా జిల్లా ఎస్పీని కలుసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ నైనికను పలువురు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానమంత్రి శ్రీకారం చుట్టిన 'ఏక్ పేడ్ మాకే నామ్' కార్యక్రమం నుంచి ప్రేరణ పొంది, 2024 నుంచి పచ్చదనాన్ని పెంపొందించే లక్ష్యంతో మొక్కల రాజశేఖర్ సహకారంతో మొక్కలు నాటడం, గింజలు సేకరించడం వంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు నైనిక వివరించింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో చిన్న వయసు నుంచే భాగస్వామ్యం కావడం ఆదర్శనీయమని, ఇలాంటి సేవా కార్యక్రమాలను అందరూ ప్రోత్సహించాలని సూచించారు. భవిష్యత్తులో నైనిక చేపట్టే కార్యక్రమాలకు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.